
జన్మదిన శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకులు శ్రీ హరీష్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు. మీరు మరెన్నో పుట్టినరోజులు
జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
HAPPY BIRTHDAY
వై.యస్.ఆర్.సీ.పీ. మండల కన్వీనర్, కె.వి.పల్లి
మండల ప్రత్యేక ఆహ్వానితులు
గ్రామ సచివాలయాల మండల కన్వీనర్
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు గోరంట్లపల్లి
సి.యల్లయ్య
ఎ.ఎం.సి. ఛైర్మన్ పీలేరు
వై.యస్.ఆర్.సీ.పీ. సోషియల్ మీడియా కన్వీనర్
వై.యస్.ఆర్.సీ.పీ. జిల్కేల్లమంద
కిషోర్ రెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు గ్యారంపల్లి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు మిరియాలవాండ్లపల్లి
ఉప సర్పంచ్ కె.వి.పల్లి
మండల కో-ఆప్షన్ సభ్యుడు
సురేంద్ర బాబు
కొండారెడ్డిగారిపల్లి
కుభేర ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ గర్నిమిట్ట
సర్పంచ్ సుగాలితాండ
సుబ్రమణ్యం
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు చింతమాకులపల్లి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు తలపుల
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు ఎం.వి.పల్లి పంచాయతీ
అమర్ బాషా
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు మిరియాలవాండ్లపల్లి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు గర్నిమిట్ట
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు నూతనకాల్వ
సురేష్
గర్నిమిట్ట
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు మారేళ్ళ
శ్రీనాథ రెడ్డి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు మారేళ్ళ
వైస్ ఎం.పి.పి.,
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు ఎం.వి.పల్లి
నాగభూషణం
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు, ఎం.వి.పల్లి
ఎ.ఎం.సి. డైరెక్టర్, కె.వి.పల్లి
మిరియాలవాండ్లపల్లి
మహాల్ రాజుపల్లి
మల్లికార్జున
(ఎం.పి.పి. ఈశ్వరమ్మ భర్త)
కుప్పంవారిపల్లి
సొరకాయలపేట
జిల్కేల్లమంద
జిల్కేల్లమంద
మాజీ సర్పంచ్, వడ్లకుంట
కె.వి.పల్లి
శ్రీ హరీష్ రెడ్డి గారు
APMDC డైరెక్టర్
గజ్జెల శీన్ రెడ్డి, గజ్జెల శృతి
జెడ్పీటీసీ సభ్యులు, కె.వి.పల్లి
కె.వి.పల్లి మండల వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు



ఆర్టీసీ ఉద్యోగులకు జీపీఎస్‌తో భరోసా


ఏపీఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ రాజారెడ్డి

పీలేరు రూరల్ : ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు జీపీఎస్ ప్రయోజనం కల్పించడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారని ఏపీఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ ఎ.రాజారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం మొదటి వరమైతే, గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ కల్పించడం రెండో వరమని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని తెలిపారు. సీఎం ఉద్యోగుల పక్షపాతిగా ఉద్యోగి పదవీ విరమణ చేసిన నెలలో ఉన్న మూలవేతనంపై 50 శాతం పెన్షన్ చెల్లించాలని, సంవత్సరానికి 2 కరువు భృతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. 10,117 మంది కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులర్ చేయడానికి, 6,840 పోస్టులు మంజూరు, 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపడం శుభపరిణామమని పేర్కొన్నారు.

ప్రతి కుటుంబానికి పథకాల లబ్ధి

నిమ్మనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం మండలంలోని బండ్లపై పంచాయతీలోని దుర్గంవారిపల్లె, గుట్టపల్లె, దళితవాడ, బండ్లపైదళితవాడ, బండ్లపై, జాండ్రబైలు, భూమలగడ్డ గ్రామాల్లో ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ వెంకటరత్న, వైఎస్సార్ సీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలిపారు. లబ్ధిదారులకు అందిన మొత్తాన్ని చదివి వినిపించి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తగు ఆదేశాలను అధికారులకు ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్, ఆర్బీకే చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచులు సుబ్రహ్మణ్యం, మహదేవరెడ్డి, చంద్రాయుడు, ఉషారాణి, నాయకులు చంద్రమోహన్, నాగార్జున, నాగిరెడ్డి, లక్ష్మీరెడ్డి, కదిరప్ప, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, ఎంపీడీఓ లీలామాధవి, ఎస్‌ఐ రామకృష్ణ, ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

యాత్రికులకు స్పెషల్ యాత్ర సర్వీసులు

పీలేరు రూరల్ : యాత్రికులు, భక్తులకు అనువుగా స్పెషల్ యాత్ర సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం కుమార్ అన్నారు. గురువారం పీలేరు నుంచి గోవా స్పెషల్ యాత్ర సర్వీసు బస్సుకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికులు, భక్తులకు తక్కువ ఖర్చుతో ఆధ్యాత్మిక ప్రదేశాలు, సందర్శనా ప్రదేశాలు, ఆహ్లాదకరమైన బీచ్‌లు చూపించి తీసుకురావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐ ధనుంజయలు, మార్కెటింగ్ టీమ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా షేక్‌మహబూబ్ చాంద్



మదనపల్లె : మండల తహసీల్దార్‌గా షేక్ మహబూబ్ చాంద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా పని చేస్తున్న సీకే.శ్రీనివాసులు సాధారణ బదిలీల్లో భాగంగా తంబళ్లపల్లెకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సుండుపల్లె తహసీల్దార్‌గా పని చేస్తున్న షేక్ మహబూబ్ చాంద్ మదనపల్లెకు బదిలీపై వచ్చారు. గతంలో చిన్నమండ్యం, గుర్రంకొండ ఎఫ్‌ఏసీ తహసీల్దార్‌గా షేక్ మహబూబ్ చాంద్ బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీఓ ఎం.ఎస్.మురళీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ బావాజాన్, ఆర్‌ఐ రెడ్డెప్ప, వీఆర్వోలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

వేరుశనగ విత్తన కాయల పంపిణీ

తంబళ్లపల్లె : మండలంలోని 12 ఆర్‌బీకే (రైతుభరోసా కేంద్రాలు)లలో రైతులకు వేరుశనగ విత్తనకాయలను పంపిణీ చేశారు. ఏవో రమణకుమార్, నాయకులు రవిశంకర్‌రెడ్డి, రామశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, ఎంపీటీసీ సభ్యులు మహేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రత్నమాలిక పాల్గొన్నారు.

కలకడ : మండలంలోని బాలయ్యగారిపల్లి ఆర్బీకేలో రైతులకు విత్తనకాయలు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, వీఏఏ చందన తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం : మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు రాయితీ వేరుశనగ విత్తనాలను సజావుగా పంపిణీ చేస్తున్నట్లు ఏవో సురేష్‌బాబు తెలిపారు.

వాల్మీకిపురం సీఐగా సురేష్ కుమార్



వాల్మీకిపురం : వాల్మీకిపురం సర్కిల్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా సురేష్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న క్రిష్ణయ్య అన్నమయ్య జిల్లా కేంద్రానికి బదిలీ కాగా ఆయన స్థానంలో శ్రీ సిటిలో విధులు నిర్వహిస్తున్న సురేష్ కుమార్ బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు దుస్తుల పంపిణీ



వలంటీర్లకు దుస్తులు అందజేస్తున్న నాయకులు

కురబలకోట : మండలంలోని అంగళ్లు, మట్లివారిపల్లె తదితర గ్రామాల్లో వలంటీర్లకు మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ బి.దస్తగిరి గురువారం దుస్తులు అందజేశారు. అలాగే ఒక్కో వలంటీర్‌కు ప్రోత్సాహకంగా రూ.500 చొప్పున అందజేశారు. నియోజకవర్గంలోని వలంటీర్లందరికీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దుస్తులు అందజేస్తున్న విషయం తెలిసిందే. అంగళ్లు గ్రామ సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, కార్యదర్శి ఎంటీజీ ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.1.10 లక్షల ప్రోత్సాహకం

మండలంలోని 220 మంది గ్రామ వలంటీర్లకు స్థానిక జెడ్పీటీసీ దంపతులు బైసాని జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి రూ.1.10 లక్షలను ప్రోత్సాహకంగా ప్రకటించారు. ఒక్కో వలంటీర్‌కు రూ.500 చొప్పున అందజేయనున్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి వలంటీర్లకు మంజూరు చేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమంలో రూ.500 ప్రోత్సాహకాన్ని అందజేస్తున్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

కలికిరి : మండలంలో వివిధ దశలలో ఉన్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ గంగయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, ఏఈలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈవోపీఆర్డీ ఆజాద్, ఇన్‌చార్జి ఏఈ వెంకటేష్, గ్రామ కార్యదర్శులు రమేష్, తిమ్మారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

సముద్రాలను పరిరక్షించకపోతే పెనుముప్పు

కురబలకోట : సముద్రాలను పరిరక్షించకపోతే పెను ముప్పు తప్పదని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ పేర్కొన్నారు. గురువారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ క్యాడెట్స్ సమీపంలోని అంగళ్లు మల్లేశ్వర చెరువులో ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించారు.

నాణ్యమైన శిక్షణ ఇవ్వాలి

తంబళ్లపల్లె : స్థానిక టీఎస్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ఐటీఐలో విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని శిక్షణాధికారి ఆనందరావు ఆదేశించారు. గురువారం ఆయన ఐటీఐని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఇన్‌స్ట్రక్టర్ల పనితీరుపై ప్రిన్సిపాల్ శేషారెడ్డితో ఆరా తీశారు.

ఆస్థాన పంచాంగకర్తగా శివకుమార్‌శర్మ

మదనపల్లె సిటీ : చిత్తూరు సమీపంలోని కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ ఆస్థాన జ్యోతిష్య, వాస్తు, పంచాంగకర్తగా మదనపల్లెకు చెందిన శివకుమార్‌శర్మను నియమిస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

రైతు బజారు ఏర్పాటుకు కృషి

పీలేరు : పీలేరులో రైతు బజారు ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు సన్మానించారు. అనంతరం స్థానిక వారపు సంతలో నూతనంగా ఏర్పాటు చేసిన చేపల కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపల వ్యాపారులకు రాయితీ ద్వారా రూ. 12 లక్షలు షెడ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పూల వ్యాపారస్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గోశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, జి.వి. రాకేష్ రెడ్డి, సర్పంచ్ హబీబ్‌బాషా, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎస్.వి. చలపతి, సింగిల్‌విండో అధ్యక్షుడు బి.డి. నారాయణరెడ్డి, డైరెక్టర్లు చిన్న, మునీర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు

విజ్ఞాన శిబిరాలతో నైపుణ్యం పెంపు

గుర్రంకొండ : ప్రభుత్వం గ్రంథాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలతో పిల్లలు నైపుణ్యాలను పెంచుకోవచ్చని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ మధుబాల అన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేపర్‌క్రాఫ్ట్, డ్రాయింగ్, యోగా, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రెడ్డికుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



గుర్రంకొండ : విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న మధుబాల

వాల్మీకిపురం : స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మధుబాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, గ్రంథాలయ అధికారి రమాపతి, ఉపాధ్యాయురాలు యామిని, సచివాలయ సిబ్బంది రెడ్డి సుప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

కలకడ : స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ పూర్తి చేసుకున్న పిల్లలకు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మధుబాల ప్రశంసా పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం

బి.కొత్తకోట : మండలంలోని కోటావూరు పంచాయతీ హార్సిలీహిల్స్ క్రాస్‌లో రోడ్డుకు ఇరువైపులా ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన మొక్కలను కేంద్ర జలశక్తి అభియాన్ బృంద సభ్యులు గురువారం పరిశీలించారు. బృంద సభ్యులు ప్రకాష్‌కిచి, జియో శాస్త్రవేత్త పవార్, డ్వామా పీడీ మద్దిలేటి, ఏపీడీ నందకుమార్, ఎంపీడీఓ శంకరయ్య, ఏపీఓ మంజుల పాల్గొన్నారు.



బి.కొత్తకోట : మొక్కలు పరిశీలిస్తున్న కేంద్రబృందం

ములకలచెరువు : ప్రభుత్వ భూముల్లో ఉద్యానవన మొక్కలు పెంపకానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి ప్రకాష్‌కిచ్చి అన్నారు. కేంద్ర జలశక్తి అభియాన్ బృందం మండలంలోని సెంట్రల్‌స్కూల్‌లోని మామిడి తోటలోని రింగ్ ట్రెంచులను పరిశీలించారు. అనంతరం వేపూరికోట వద్ద ప్రభుత్వ భూమిలో ఉద్యానవన మొక్కలు పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మామిళ్లవారిపల్లె వద్ద ఫారంపాండ్, రోడ్డుకు ఇరువైపుల నాటిన అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. సోంపల్లె పంచాయతీలోని బిల్లూరివారిపల్లె దిగువకుంటలో చేపట్టిన అమృత్ సరోవర్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అశ్వని, ఏపీఓ నారాయణస్వా మి, ఈసీ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

మదనపల్లె సిటీ : మండలంలోని అంకిశెట్టిపల్లె పంచాయతీ గాంధీపురంలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట గురువారం వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ జోనల్ సహ కన్వీనర్ రెడ్డప్పరావు, సర్పంచ్ శరత్ రెడ్డి, ఉప సర్పంచు రమణ, సమరసత సేవా సంస్థ సభ్యులు శ్రీధర్‌రాజు, వేణు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం : కుదురుచీమనపల్లె మిట్టయంబాడిలో నూతనంగా నిర్మించిన శ్రీరుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.

కలకడ : మండలంలోని కోన గ్రామంలో పాతకోన శివాలయంలో విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీగిరిజా కల్యాణం నిర్వహించారు.

చదువుకున్న చోటే కొలువు

తంబళ్లపల్లె : విద్యార్థి దశలో చదువుకున్న చోటే చదువు పూర్తయిన తరువాత కొలువు చేసే అవకాశం కొందరికే దొరుకుతుంది. కన్నెమడుగు పాఠశాలలో చదువుకున్న నాగసుబ్బరాయుడు గురువారం అదే పాఠశాలలో హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కోసువారిపల్లె ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

నిమ్మనపల్లె :
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహైస్కూల్ తెలుగు) ప్రధానోపాధ్యాయులుగా పి.అంజాద్‌అలీఖాన్ బాధ్యతలు చేపట్టారు. బి.కొత్తకోట బాలుర హైస్కూల్‌ల్లో పని చేస్తూ సాధారణ బదిలీల్లో నిమ్మనపల్లె జెడ్పీహెచ్ఎస్(తెలుగు) హెచ్ఎంగా బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న హెచ్ఎం శ్రీదేవి వాల్మీకిపురంలోని జెడ్పీ హైస్కూల్(ఉర్దూ)కు బదిలీ అయ్యారు.

మదనపల్లె సిటీ :
మదనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన వాల్మీకిపురం మండలం చింతపర్తి నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ పాఠశాలలో పని చేసిన రెడ్డన్నశెట్టి చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం శంకర్రాయపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు.

పాత బస్సు పాసులను అందజేయండి

గుర్రంకొండ : విద్యార్థిని, విద్యార్థులు గతంలో తీసుకొని తమ వద్ద ఉంచుకొన్న పాత బస్‌పాసులను ఆయా పాఠశాలల్లో అందజేయాలని మదనపల్లె రెండవ డిపో మేనేజర్ నిరంజన్ అన్నారు. గురువారం గుర్రంకొండలో ఆయన పర్యటించి ఎంఈవో సురేంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చదువుకొంటున్న విద్యార్థులు గత ఏడాది విద్యాసంవత్సరంలో తీసుకొన్న పాత బస్‌పాస్‌లను వెంటనే అందజేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కలకడ : మండలంలోని కర్నూలు, చిత్తూరు జాతీయ రహదారిపై బాటవారిపల్లె వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. చలమయ్యగారిపల్లె నుంచి రమణ, కళావతి(35) దంపతులు బైక్‌పై కలకడకు వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కళావతి తీవ్రంగా, రమణ స్వల్పంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో పీలేరు ప్రభుత్వం ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గంమధ్యలో కళావతి మృతి చెందింది. రమణను ఆస్పత్రిలో చేర్చారు.

నేడు మండల సమావేశం

పెద్దమండ్యం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో శ్రీధర్‌రావు తెలిపారు. ఎంపీపీ గుర్రం పూర్ణ చంద్రిక అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.